Published from Kadapa
RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మొరవపల్లి లోఘనంగా శ్రీ శ్రీ శ్రీ ధనుమకొండ గంగమ్మ జాతర ..!

కడప
KADAPA
సంపుటి:01 | సంచిక:213 | మంగళవారం | జులై 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.213 | Tuesday | 08 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# పెరిగి పోతున్న అక్రమ సంబంధాలు...

ప్రేమ పేరుతో రంగంలోకి దింపడం..
పెళ్లి అనే పిలుపుతో నిలువునా ముంచడం..

డబ్బుల కోసం దేనికయిన సిద్ధం అంటూ సొల్లు కబుర్లు..
ఒకడితో వివాహం...మరొకడిటితో సహజీవనం... మరొకడిటితో ప్రేమ...
స్థాయిని బట్టి బండి సెల్ ఫోన్ జల్సాలు...ఆపై ఇంకా..
ఒకడికి తెలియకుండా ఇంకొకడితో శారీరక సంబందాలు...
టోల్ గేట్ అవసరాల కోసం ఒకరు..ఎదు గుదల కోసం ఇంకొకరు ..
తల్లులే కీలక పాత్ర పోషిస్తుంటే...
అవసరాలు కోసం తండ్రి కూడాను..
తండ్రికి తాగుడుకు..తల్లికి ఫ్రీ గా అన్ని సమకూర్చడానికి
సరసాల మాటున సంసారాలు తీయడానికి కూడా సిద్ధమవుతుంటే...

కారు..షికారు కోసం ఎన్ని కపట ప్రేమలో ...
పేరు డబ్బున్నోడు దొరికితే చాలు..
వీరంతా తూచ్..పెళ్లి ప్రపోజల్ తో పరుగులు..
తల్లిదండ్రులు లే సంధానా కర్తలవుతుంటే...
మోసపోయామని తనువు చాలించేందుకు సిద్ధ మవుతుంటుంటే...
దీనినే ప్రేమంటారా... ఇదేమి ప్రేమరా అయ్యా...
ఏమిటీ ప్రేమ ముసుగులో ప్రాణాలు తీస్తున్న బాగోతం...

**ఇది ఒక యదార్ధ బైటికి రాలేని వింత కథ**

ప్రతి మనిషి తన జన్మంత సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటారు ...ఇటువంటి సంతోషకరమైన జీవితం గడపడానికి మనిషికి కొన్ని అంశాలు చాలా అవసరం అని అనుకుంటాడు ..అందులో ముఖ్యమైనవి తన అవసరాలు తీరే విధంగా ఉంటేనే మనిషి ఎక్కడైనా కూడా స్థిరంగా ఉంటాడు.. అంటే ఇప్పుడు ఒక ఊరిలో ఒక వ్యక్తి నివసిస్తున్నాడు అనుకుందాం ఆ వ్యక్తికి ఆ ఊరిలో తను తను బ్రతకడానికి అవసరమయ్యే అవసరాలన్నీ తీరే విధంగా ఉంటే ఆ వ్యక్తి ఎప్పటికీ ఆ ఊరు వదిలి వెళ్ళడు ..ఒకవేళ తనకి తగిన విధంగా ఆ ఊరు తన అవసరాలు తీర్చలేక పోయింది ..అంటే ఆ వ్యక్తి తన అవసరాలు తీర్చగలిగే ఊరికి వెళ్ళిపోవడం జరుగుతుంది .ఎందుకంటే తనకి ఇక్కడి కన్నా ఆ ఊరిలోనే తన అవసరాలు తీరుతాయి,, సంతోషం అనేది దక్కుతుంది..అదేవిధంగా వివాహేతర సంబంధాల విషయంలో జరిగేది ఇదే పురుషుడికి మరియు స్త్రీకి పెళ్లి అనేది ఎన్నో ఆశలతో ముడిపడిన అంశం ..ఎప్పుడైతే జీవిత భాగస్వామి తను కోరుకున్న విధంగా వారి పట్ల ఉండరో .. అప్పుడే మనసులో తెలియని దూరం అనేది ఏర్పడుతుంది ..

మిగతా 2లో





## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ వివాదం...చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలన్న షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు.కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు. "ఒక్కో విద్యార్థి సుమారు రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఐదేళ్ల కోర్సు పూర్తి చేయబోతున్నారు. ఈ సమయంలో వారి సర్టిఫికెట్లకు విలువ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2



## కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు: పేర్ని నాని

సత్తెనపల్లి పోలీసుల విచారణకు హాజరైన పేర్ని నాని
అధికార పార్టీ ఒత్తిడితోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపణ
పోలీసులు అమాయకులు, బదిలీలకు భయపడుతున్నారని వెల్లడి
రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన అంటూ తీవ్ర విమర్శలు

2

## మీ తండ్రి హయాంలోనే భయపడలేదు.. మీ రప్పా రప్పాకు భయపడతామా?



ప్రతిపక్షంలో ఉన్నా జగన్ వైఖరి మారలేదన్న మంత్రి లోకేశ్
అధికారం పోయినా ఇంకా హెలికాప్టర్‌లోనే తిరుగుతున్నారని విమర్శ
పల్నాడు పర్యటనలో కార్యకర్త మృతిపై జగన్ తీరును తప్పుబట్టిన లోకేష్
కారు కిందపడ్డ కార్యకర్తను కనీసం చూడలేదని తీవ్ర ఆరోపణ
బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను వైసీపీ ప్రోత్సహించిందని వ్యాఖ్య
నెల్లూరులో టీడీపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం



## కృష్ణ..కృష్ణా...ఈ అక్రమ కట్టడాలమాటేమిటి...

మైమరిపిస్తోన్న మైలవరపు మాయలు..
మామూళ్ల ముట్టాయో లేక మైలవరపు మాయలో ఉన్నారో మున్సిపల్ అధికారులు...
వసంతమా ఇంకెన్ని వసంతాలు చేసుకోవాలి ఇలా..
వరుస అక్రమాలు మన సొంతం అయ్యాయా...
వసంతం కూడా వారి సొంతమైతే కార్పొరేషన్ సంఘతేంటీ...
ఇన్ని వసంత గాణాలు మైమరిపిస్తుంటే మైలవరపు మురిసిపోడా...
మామూళ్ల మత్తు మాములుగా ఉండదు గా...
అందుకేగా మీ పార్టీ ఎంచుకున్నది ...



కూటమి లో ఉంటే ఎన్ని అక్రమ కట్టడాలైన కట్టుకోవచ్చా...
కమిషనర్ గారు ఏమిటండి ఈ కట్టడాల మాయా...
సిటీ ప్లానర్ చల్లగా సేద తీరితే సరిపోతుందా...
ప్లానింగ్ సెక్రటరీ లు బాగానే ప్లాన్ చేసినట్లున్నారుగా...
అంతా పక్కాగా ప్లాన్ చేసినట్లయితే పనులు ఆపేవాడు లేరుగా...
పురపాలక నోట్లో పుట్ట మున్న కొట్టినట్లేగా...
ఓ పురపాలకసంఘమా నీ పురాణం వినడం సాధ్యమా...



పూర్తి వివరాలు మీ ప్రజాభూమి లో...రేపటి సంచికలో..

## నారాకోడూరువారి ఇంట పంట పండిందట...

పోరంబోకు కోడలు పోకిరి పిల్లలు ...
కలిసివచ్చే కాలానికి నడిచివచ్చే కొడుకులు చూసి...
నవ్వులు పూలు పూయిస్తున్న నానమ్మ..
తండ్రులెందరో తెలియక తిక మక పడుతున్న తింగరి పిల్లలు..

అత్తమ్మ ఆస్తి ,పరిటాల పొలం పై కన్నేసి కామాంధురాలు..
కొత్త కోడలిని చూసి కళ్ళల్లో ఆనందం చూస్తే..
ఇంకెంత మందికి కోడలి అవుతుందో ఈ కామాంధురాలు..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో.

ఉన్న తండ్రిని కాదని ఇంకెందరిని తండ్రులు చేస్తుందో..
ఆ కారు పోయింది...ఈ కారు ఇంకెన్ని రోజులో మరి..
వాడి తేదీ ఫిబ్రవరి 26 మరి వీడి తేదీ...?
ఈ కామాంధురాలి చేతిలో కాటికి పోయేదెందరో...ఉండే దేందరో...

ప్రజాభూమి

## కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

"ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా భయపడేది లేదు. జగన్ జెండాను వదిలే ప్రసక్తే లేదు" అంటూ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తనపై నమోదైన కేసు విచారణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరైన పేర్ని నాని... విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ల గ్రామంలో పర్యటించినప్పుడు నేను కూడా ఆయన వెంట ఉన్నాను. కేవలం మూడు కార్లలో వెళ్లిన వంద మందిలో ఒకడినైన నాపై ఏకంగా 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమే," అని పేర్ని నాని ఆరోపించారు. ఈ కేసులో సత్తెనపల్లి పోలీసుల తప్పేమీ లేదని, వారు కేవలం పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారని అన్నారు. "అధికార పార్టీ నేతలు చెప్పినట్టు వినకపోతే బదిలీలు చేస్తామని, సస్పెండ్ చేస్తామని పోలీసులను భయపెడుతున్నారు. ఆ ఒత్తిడితోనే వారు అమాయకులపై కేసులు పెట్టాల్సి వస్తోంది" అని నాని వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## భారత వైమానిక దళంలోకి 5th జనరేషన్ యుద్ధవిమానం



భారత వైమానిక దళానికి మరొక బలం తోడుకానుంది. అతి త్వరలోనే 5Th జనరేషన్ యుద్ధ విమానం Su-57E జతకానుంది. ఈ దెబ్బతో రాఫెల్ కన్నా అత్యంత శక్తివంతమైన తర్వాతి తరం యుద్ధ విమానం భారత వైమానిక దళానికి తోడు కానుంది. ప్రస్తుతం భారత వద్ద ఉన్న అత్యధిక రాఫెల్ యుద్ధ విమానం 4.5 వ జనరేషన్ యుద్ధ విమానం. అయితే ఇది దాని తర్వాత తరం ఐదవ తరం యుద్ధ విమానంగా Su-57E భారత వైమానిక దళంలోకి అడుగు పెట్టనుంది. ఈ మేరకు భారత్ రష్యా మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. భారతదేశం , రష్యా మధ్య రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత వైమానిక దళం (IAF)లో 5th జనరేషన్ యుద్ధవిమానాల కొరతను తీర్చడానికి, రష్యా భారతదేశానికి వ్యూహాత్మక , బలమైన రక్షణ ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందంలో భాగంగా సుఖోయ్ Su-57 (ఐదవ తరం స్టెల్త్ ఫైటర్) , Su-35M (4.5 తరం ఎయిర్ సుపీరియారిటీ ఫైటర్) ఉన్నాయి. ఈ ఒప్పందం భారత వైమానిక దళానికి అత్యాధునిక శక్తిని అందించడమే కాకుండా మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ చర్యలకు కూడా ఎంతో సపోర్ట్ చేయనుంది.

Su-57E ప్రత్యేకతలు ఇవే.. రష్యన్ ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీ రోస్టెక్ , సుఖోయ్ ఇటీవల భారత ప్రభుత్వానికి ఒక మంచి ఆఫర్ తో ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) , నాసిక్ ప్లాంట్‌లో తయారు చేయడానికి వీలుగా Su-57E ఫైటర్ జెట్ కు సంబంధించి పూర్తి టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ సైతం భారత్ కు బదిలీ చేసేందుకు సైతం ఈ ఒప్పందంలో రష్యా అంగీకరించింది. ఇప్పటివరకు 220 కి పైగా Su-30MKI జెట్‌లను విజయవంతంగా భారత్ లోని నాసిక్ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ప్లాంటులోనే తయారు చేశారు. సాధారణంగా యుద్ధ విమానాలను విక్రయిింయి. వాటి టెక్నాలజీని మాత్రం ఆయా దేశాలు తమ వద్దే ఉంచుకుంటాయి. కానీ రష్యా మాత్రం భవిష్యత్తులో ఈ విమానాలను భారత్ లోనే తయారు చేసుకునేందుకు వీలుగా టెక్నాలజీ సైతం ట్రాన్స్ ఫర్ చేసేందుకు సిద్ధమవుతోంది.

రష్యా ఆఫర్ లో భాగంగా Su-57E యుద్ధ విమానంతో పాటు,దాని సోర్స్ కోడ్‌కు యాక్సెస్ కూడా అందించనున్నారు. దీని అర్థం రష్యా సహాయం లేకుండానే భారతదేశం భవిష్యత్తులో ఈ విమానాలను తయారు చేసుకోవచ్చు. ఇది మేక్ ఇన్ ఇండియా , ఆత్మనిర్భర్ భారత్ కు ఇది ఒక పెద్ద బూస్ట్ అని చెప్పవచ్చు.

# పెరిగి పోతున్న అక్రమ సంబంధాలు...

మొదటిపేజీ తరువాయి

పైన చెప్పిన విధంగా మనిషికి ఎక్కడైతే సంతోషం లభించదో ... ఆ సంతోషం ఇంకొకచోట వెతుక్కోవడం జరుగుతుంది.. జీవిత భాగస్వామి దగ్గర ప్రేమ,, సంతృప్తి పొందనప్పుడు ..ఆ ప్రేమ,, ఆ సంతృప్తిని వేరొకరి దగ్గర వెతుక్కోవడం జరుగుతుంది.జీవిత భాగస్వామి నుండి ఎటువంటి ప్రేమ వాత్సల్యం పొందక వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారు కొందరైతే... జీవిత భాగస్వామి అన్ని విధాలుగా సరిపోయే విధంగా ఉన్నా కూడా వివాహేతర సంబంధాలు పెట్టుకునే వారు ఉన్నారు.. అది వాళ్ళ మానసిక స్థితిని బట్టి ఉంటుంది.ఇంకొందరు .జీవితమంతా జీవిత భాగస్వామి నుండి ఎటువంటి సంతోషం పొందకున్నా కూడా పక్కదారి పట్టిపోకుండా కుటుంబానికి విలువ ఇచ్చే వాళ్ళు కూడా చాలామంది ఉన్నారు.పైన చెప్పినవన్నీ ముఖ్య కారణాలు కాదు ముఖ్య కారణం ఇంకొకటి ఉంది అదే మన మనసు ... మన మనసు మన ఆధీనంలో లేకుంటే ఎటువంటి చెడు దారి కనపడిన ఆ దారిలోనే వెళ్లడం జరుగుతుంది. అయితే ఇక్కడ ప్రధానంగా చెప్పబడుతున్న అంశమేమిటంటే శరీర వాంఛనా, కామమా, లేక డబ్బు పై వ్యామోహమా, లేక ఒకడితో ఉండటం తృప్తి లేని జీవితమా అన్నది అర్థం కానీ ప్రశ్న.సాధారణంగా ఒక అడ మగ లో లేని ఆనందం కోసం అడ్డాడరులు తొక్కడం అనేది సర్వ సాధారణం అనుకోవాలి. ఇక్కడ ముందు నుంచి చెప్పుకొస్తున్న బెజవాడ బేబి అక్రమ సంబందాలు విచిత్రంగా ఉన్నాయి. ఈ బేబి అక్తమ సంబంధాలు మితి మీరి పోతున్నాయి.చక్కటి భర్త పిల్లలు ఉన్నా పరాయి మగాడు కొంచెం స్థాయి కనిపిస్తే వాడితో నిస్సిగ్గుగా, నిరభ్యంతరంగా నదివీధుల లో పగలు రాత్రి తేడా లేకుండా చెట్టాపట్టాలేసుకుని చిందులు వేయడం పరిపాటిగా మారింది. ఇలా దేశం కానీ దేశంలో కూడా దేశ దిమ్మరి పనులు చేసి స్వదేశానికి తిరిగి వచ్చి ఇక్కడ తిరుగుళ్లకు తక్కువేమీ లేకుండా ఏకంగా ఇద్దరు పిల్లలున్నా మళ్లీ పిల్లలు కనేందుకు సిద్ధమయితే అందుకు కారణమైన వాడు మాత్రం కేవలం రెండు సార్లు మాత్రమే పిండాలు కరిగించేసాడు.ఎందుకంటే వాడికి ఇలాంటి పిల్లలున్న పోరంబోకు ప్రియురాళ్లు లెక్క లేనన్ని ఉండటమే ఇందుకు కారణం. ఏ పిల్లలకు తండ్రి కావాలో తెలియక ఉన్న పిల్లలు చాలు లే అని పిండాలు కరిగించేసాడు ఆ తిరుగుబోతు వాడు దీని తిరుగుబోతు తనం చూసి. ఇక్కడ అచ్చర్యపడాల్సిన అంశం ఏమిటంటే కట్టుకున్న మొగుడు పిల్లలు ఉన్నా ఉదయం 10నుంచి సాయంత్రం4 వరకు ప్రియుడి ఇంటిలో ఉండటం ఆ తరువాత అసలు ఇంటికి చేరుకోవడం ఇలా వాడి ఇళ్ళు ఒల్లును గుల్ల చేస్తూ నే రంగురాళ్ల వాడితో రహస్య కార్యకలాపాలు ఒకవైపు పుండు పుట్టిన వాడితో మరోవైపు వైఫై లాగా చుట్టు తిప్పుకుంటూ తన కామ క్రీడలు కోన సాగించేది. ఇవన్నీ సరి పోనట్లు తల్లి కూతుళ్లు కలిపి ఇంకొకడితో రహస్య ప్రేమాయణం రికార్డింగ్ కోసం,స్వరాల కోసం స్వరశిల్పి తో సరసాలు ఇలా కొనసాగుతూ జీవిస్తూ మళ్లీ ఇంటికి వెళ్లి భర్తను బురిడీ కొట్టించి అక్కడ బుర్రకథలు అల్లడం అలవాటుగా మారిపోయింది ఈ బెజవాడ బేబి కి. <

అయితే ఈ బేబి అక్రమ సంబంధం వెనుక ఉన్న అంతరార్థం చాలానే ఉంది.వీధి కుక్క ఒక ఇంటి అన్నం రుచించదు అన్న చందంగా ఈ బేబి ఒకరి తో సుఖపడదనుకుంటా.భర్తే ప్రాణమని ఒకరితో చెప్పి నంగనాచి ఏడుపుతో బుట్టలో వేసుకోవాలని చూడడం.. మామయ్య ఏమిటీ నేను అందంగా లేనా ఏ మామయ్య నేను నీకు నచ్చ లేదా టీఎస్సార్ అని రంగురాల్లోడికి దీని వయ్యారాలు వలబోస్తే వాడు పరవశించి పోయి వాడు ముసలోడన్నది కూడా ఆలోచన చేయకుండా ఉన్న కాకిబంగారంకు మెరుగులు దిద్దుకుని ఆఖరికి డ్రెస్ లు కూడా ఇద్దరూ ఒకటే వేసుకొని కారులో షికార్లు చేసించి బేబి అలసి పోతే మద్యలో సురాపానం కూడా ఇప్పించి వాడు కొంచెం పుచ్చుకుని "పాటల పల్లకిలోన.. చిగురాకుల సవ్వడిలోన.. నిరంతరం వసంతమే సంగీతం.. గుప్పెడు గుండెలలోన.. గుడి గంటల సందడిలోన.. ప్రతి క్షణం స్వరార్చనే సంగీతం."అని వాగుతూ తిరగని ఊరు, చేయని షాపింగ్, తినని తిండి,పడరాని పాట్లు పడి అప్పులు చేసి బేబి హ్యాండ్ ఇవ్వగా చివరికి "పాటల పల్లకివై ఊరేగే చిరుగాలికంటికి కనబడవే నిన్నెక్కడ వెతకాలినీ తోడు లేనిదే శ్వాసకి శ్వాస ఆడదే"అని అల్లాడి పోతూ బడ్డి కొట్టు కు పోయిన ,బార్బీకూ పోయిన దాని ఊహలు మరవక ఏ ఆడపిల్లను చూసిన మామయ్య అనే మాటలలో మునిగి తేలిన రంగురాల్లోడికి తన పట్టపురాణి బేబి గుర్తుచేసుకుంటూ గదిలోని మదిని తలుచుకుంటూ పైకి గంభీరంగా ఉంటూ లోన గాయపడి చస్తూ కారులో షికారు కు మామిడితోట గెస్ట్ హౌస్ కు నువ్వుస్తవా నువ్వొస్తావా అంటూ నడివీధుల్లో నాట్యమాడుతున్నాడు ఈ రంగురాల్లోడు. ఇక వీడి శఖం ముగిశాక పుండు పుట్టిన వాడితో ప్రేమాయణం కొనసాగిస్తూ దాడికి ఉద్యోగం లో ఏ ఇబ్బంది రాకుండా పుండుకు పౌడర్ పూస్తూ పూట గడుపు కుంటూ ఉండగా ఇంకొకడిని రంగంలోకి దింపింది. ఇవన్నీ టిల్లు కు తెలిసే ఉంటాయని అనుకుంటున్నారు అక్కడి వారు.పాపం ఈ మాయలాడి బేబి మాయలు తెలియక వాడొక్కడిని పెళ్లి అనుకుంటే వాడు పోయాడు ఆనాటి ఈ నాటి వరకు పరాయి వాడిమొహం కన్నెత్తి కూడా చూడలేదని అనుకుని ఈ మాయ బేబి కోసంఉనికి కోసం ఉన్నదంతా దారపోసి అన్ని దారుల్లో తిరిగాడు. ఆఖరికి పెళ్లి కి సిద్ధపడ్డాడు.టోల్ గేట్,ఏ గేటు పడినా ఈ కొత్త పిచ్చోడి కాలు నిలబడక పోయింది.చివరికి ఈ పిచ్చోడు కూడా మరో రంగురాల్లోడి అనుభూతి ఎదురయ్యింది. అయితే వీటన్నిటి వెనుక పరాయి దేశం నుంచి స్వదేశం వరకు సొంత కూతురి కాపురం లో నిప్పులు పోసి ఒక కామాంధురాలిగి గా చేసి దగ్గరుండి అత్తరు పూసి అల్లుళ్ళ ను ప్రోత్సహించడం లో దీని తల్లి చేసిన లొల్లి బహుశా ఏ తల్లి కూడా ఈ భూమి మీద ఇంత దారుణనానికి ఒడిగట్ట దని అనుకొంటా..ఎక్కడయిన తాను తప్పుచేసైన తన పిల్లలను మంచి మార్గం లోకి పంపించే తల్లులున్న ఈ భూమి మీద తల్లే కూతురు బంగారు భవిష్యత్తును బజారు పాలు చేసిందంటే ఆ తల్లి ఏ తల్లో అందుకే ఆనాడు ఆ తన్నులు సరిపోలేదనిపిస్తుంది.ఇవన్నీ తెలిసిన అమాయక మొగుడు అమాయక తండ్రి.భార్య కూతురు గాలి తిరుగుడు తిరుగుతున్న ఏ సంతలోకి పోయిన చివరికి మన దొడ్డిలోకి వస్తాయి లే అనే చందంగా నేను ఒక నా కూతురిని మగాడిలా పెంచాను అని మందు తాగి మైకం కూతలు కూసుకుంటూ తల్లి కూతుళ్లు ఏ మగాడిని పరిచయం చేస్తే వాడితో శుక్లాం బరదరం అని అనుకుంటూ ఏ అల్లుడు బండి ఇస్తే ఆ బండిలో తిరుగుతూ బజారు బ్రతుకుతున్న వీడి తీరుతో నవ్వుతోంది ఈ పాడులోకం

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీవివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పనప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం-మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ వివాదం...చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలన్న షర్మిల

మొదటిపేజీ తరువాయి

ఈ సమస్యకు మాజీ ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎంపీ అవినాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. "అధికారంలో ఉన్నప్పుడు సీఓఏ అనుమతుల కోసం వారెందుకు ప్రయత్నించలేదు? ఢిల్లీలోనే ఉండే సీఓఏతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు?" అని ఆమె ప్రశ్నించారు.

అదే సమయంలో, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఉందని షర్మిల స్పష్టం చేశారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అయినా ఈ చిన్న విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? విద్యార్థుల సర్టిఫికెట్లకు విలువ లేకపోతే వారి భవిష్యత్తు ఏమిటి? అని నిలదీశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.

## మీ తండ్రి హయాంలోనే భయపడలేదు.. మీ రప్పా రప్పాకు భయపడతామా?

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు:-

"మీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా పార్టీకి చెందిన 164 మంది కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. ఆనాడే మేము భయపడలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయిన మీ బెదిరింపులకు భయపడతామా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షంలోకి వచ్చినా జగన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఆయన పర్యటనలంటేనే ప్రజల ప్రాణాలు తీయడమని ఘాటుగా విమర్శించారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో టీడీపీ పట్టణ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళుతున్నారు, పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారు. ఒకరిని కారు కింద పడేసి చంపారు. రెండో వ్యక్తి ఊపిరాడక చనిపోయారు. మూడో వ్యక్తి అంబులెన్స్ లో ఇరుక్కుపోయారు. జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. కార్యకర్తను రోడ్డున పక్కన పడేసి వెళ్లిపోయారు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు.వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బ్లేడ్ బ్యాచ్ ను, గంజాయి బ్యాచ్ ను ప్రోత్సహిస్తున్నారు. మీ తండ్రి హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారు. అప్పుడే భయపడలేదు, మీ రప్పా, రప్పాకు భయపడతామా? ప్రతిపక్షంలో ఉండగా బాబు గారి ఇంటి గేటుకు తాళ్లు కట్టారు. వీరు మాట్లాడతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉంది. తిరగమంటే మనుషులను చంపుతున్నారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారు. చిన్నసందులో వెళ్తా, మరో ముగ్గురుని చంపుతా అంటున్నారు. "మనకు ఉన్న పెద్ద జబ్బు అలగడం. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కొన్ని నిర్ణయాలు తప్పు కావచ్చు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు గారు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు పస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి..." అని లోకేశ్ హితవు పలికారు.సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు.

ప్రజాభూమి



## సింహాచలం తొలి పావంచల దగ్గర నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోయిన ప్రాంతాన్నిసందర్శించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సింహాచలం తొలి పావంచల దగ్గర నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోయిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు షెడ్ కూలిపోయిన సంఘటనకు సింహాచలం దేవస్థానం పూర్తి బాధ్యత వహించాలి. ఇంతమంది దేవస్థానం యంత్రాంగం.. ఈఈ లు.. డీఈ లు.. ఏఈ లు.. ఇతర దేవస్థానాల నుంచి అనేకమంది ఇంజనీర్లు ఉన్నా షెడ్ కూలిపోయిన సంఘటన చోటు చేసుకోవడం క్షమించరాని నేరం.కాంట్రాక్టర్ తో దగ్గరుండి ఇంజనీర్లు పనిచేయించికోవాలి తప్పు.. నెపం కేవలం కాంట్రాక్టర్ మీద నెట్టేయడం సరి కాదు. సింహాచలంలో జరిగే రెండు, మూడు ముఖ్యమైన పండుగలను కూడా సరిగా చేయకపోతే చరిత్ర క్షమించదు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంటుంది.గిరి ప్రదక్షిణ రోజున షెడ్ కూలిపోయి ఉంటే ప్రమాదం ఏ స్థాయిలో ఉండేదో ఊహించుకుంటే భయమేస్తుంది.తొలి పావంచల దగ్గర శాశ్వత షెడ్ వేసే ప్రతిపాదన పరిశీలిస్తాం.

## జాగరపు శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కుల మత రాజకీయాల అతీతంగా ఈరోజు డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం గాజువాక అధ్యక్షుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో భారతదేశం ఉపప్రధాని స్వాతంత్ర సమర యోధుడు, రిజర్వేషన్ల పరిరక్షుడు డా.బాబు జగ్జీవనె రామ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ నాయకులు జాగరపు శ్రీను మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక కాలం కేంద్రమంత్రిగా పనిచేసిన అపజయంలేని రాజకీయ నాయకుడు స్వర్గీయ. భారతదేశం ఉప ప్రధాని "డాక్టర్" శ్రీ బాబు జగ్జవన్ రామ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ములకలపల్లి ప్రకాష్, వెంకటరమణ, ముసలి నాయుడు, బిబిసి బాక్సింగ్ కోచస్ చెట్టి వెంకటేష్ కనక మురళి కిరణ్ మరియు ఎన్ రవీంద్ర తదితరు మిత్రులు పాల్గొన్నారు,

## జర్నలిస్టులు అన్ని సమస్యలు పరిష్కరిస్తాం...వైద్య పరీక్షలు కు ఆదేశాలు జారీ చేశాం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



స్కూల్ ఫీజు రాయితీ ఉత్తర్వులువెంటనే ఇవ్వాలని డి ఆర్ ఒ కు ఆదేశాలు విశాఖ జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు సంబంధించిన అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను కలిసి పెండింగ్ సమస్యలను ప్రస్తావించారు. అలాగే ఇతర జిల్లాల్లో జర్నలిస్ట్ ల కోసం అమలు చేస్తున్న ఉత్తర్వులు కలెక్టర్ కు వీరు అందజేయడం జరిగింది. జర్నలిస్టులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే స్కూల్ ఫీజు రాయితీ ఉత్తర్వులు కూడా తక్షణమే అందజేయాలని డిఆర్ఓ. భవాని శంకర్ ను ఆదేశించారు. ఇంకా జర్నలిస్ట్ లు పెండింగ్ సమస్యలు ఉంటే వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ చెప్పారు.ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ్, కార్యదర్శి జి శ్రీనివాసరావు.ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. ఎస్. ప్రసాద్, బ్రాడ్ కాస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు కే మదన్ చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు జగన్మోహన్, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి శివప్రసాద్, ఎన్ రామకృష్ణ. రాజశేఖర్. పిల్ల నగేష్ బాబు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన పాల్గొన్న శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి





గాజువాక నియోజకవర్గం 75 వ వార్డ్ కార్పొరేటర్ పులి వెంకటరమణారెడ్డి లక్ష్మీబాయి గారు ఆధ్వర్యంలో పెదగంట్యాడ మరియు నెల్లిముక్కు గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులైన గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ఆంధ్ర రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మరియు విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి లిగోవింద్ రెడ్డి పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో నెల్లిముక్కు పెదగంట్యాడ గ్రామ పెద్దలు కూటమి నాయకులు జీవీఎంసీ అధికారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజా భూమి, జీలుగుమిల్లి.



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ మరియు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు,డప్పులతో ఎమ్మెల్యే ని ఎమ్మార్పీఎస్నాయకులు సాదరంగా ఆహ్వానించారు. ముందుగా బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి ఎమ్మెల్యే పులా మాలలు వేశారు.అనంతరం నాయకులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ ను గ్రామస్థులు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కట్ చేసి మాదిగల రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ పార్టీ మందకృష్ణ మాదిగ చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,గ్రామస్థులు,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి శాసనసభ్యులు రో షన్ కుమార్ పై అసత్య ప్రసారం తగదు

ప్రజా భూమి, కామవరపుకోట




చింతలపూడి శాసనసభ్యులు సంఘ రోషన్ కుమార్ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారని చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు ఏలూరి హరిబాబు అన్నారు. కామవరపుకోట గ్రామంలోని కోనేరు గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ్యులు అనునిత్యం నియోజవర్గంలో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళుతున్నారని అన్నారు. కొందరు కావాలని ఒక వర్గం అసత్య ప్రచారానికి తరలిపోయిందని ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎస్సీ, బీసీ, మైనార్టీ, గాలికి చెందిన రాజకీయ నాయకులు పలురు పార్టీ కార్యకర్తల పాల్గొని ఖండించారు.

## 'పురం' వైసీపీలో మూడు ముక్కలాట...!!!-ఆధిపత్యం కోసం నేతల ఆరాటం

### -కార్యకర్తల్లో గందరగోళం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనాదిగా హిందూపురం నియోజకవర్గం గ్రూపు రాజకీయాలకు నెలవుగా నిలుస్తోంది. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఇక్కడ గ్రూపు రాజకీయాలు షరా మామూలుగా మారాయి. ఎన్నికల సమయంలో మాత్రం అందరూ కలిసి ఉన్నట్లు చెబుతున్నా ఆ తర్వాత ఎవరికివారుగా రాజకీయాలు చేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి నందమూరి బాలకృష్ణ చేతిలో ఓటమి చవిచూసిన దీపికా వేణు రెడ్డి ప్రస్తుతం నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ మొదటి నుండి తన కార్యకలాపాలను వేరుగానే నిర్వహిస్తూ వస్తున్నారు. ఇకపోతే తాజాగా మాజీ సమన్వయకర్త, సీనియర్ వైకాపా నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి తెరపైకి వచ్చారు. గత కొంతకాలంగా వేణుగోపాల్ రెడ్డి తన వర్గీయులను కలుపుకొని చురుగ్గా అటు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఇటు పార్టీలో తటస్థంగా ఉంటున్న నాయకులను కలుసుకొని మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఇటీవలే తన జన్మదిన వేడుకలను కొండూరు వేణుగోపాల్ రెడ్డి పెద్ద ఎత్తున నిర్వహించి పార్టీలో తటస్థంగా ఉన్న నేతల మద్దతు కూడగట్టుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాల్సిన నేతలు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా తమ ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు తాపత్రయపడుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దీంతో కార్యకర్తల పరిస్థితి గందరగోళంగా తయారయింది. ఏ నేత వద్దకు వెళితే తమకు మరో నేత నుండి ఇబ్బందులు ఎదురవుతాయోనని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కార్యకర్తలపై గ్రూపుల ముద్రపడడంతో తీవ్రయోమయానికి గురవుతున్నారు. మరి కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు తమకు ఎవరు అనుకూలంగా ఉంటే ఆ నేత కు అనుకూలంగా ఉండు తమ కార్యకలాపాలను చక్కదిద్దుకుంటున్నారు. తాజాగా మంగళవారం నాడు కూడా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఎవరికి వారు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ గ్రూపు రాజకీయాల తలనొప్పి కారణంగా కొందరు తటస్థ నాయకులు ఎటూ తేల్చుకోక నిమ్మకుండి పోతున్నారు. నేతలు ఎవరికి వారుగా అటు పార్టీ కార్యక్రమాలు ఇటు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు చేపడుతున్నా అధిష్టానం కూడా పెద్దగా జోక్యం చేసుకోవడం లేదని కొందరు కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో కూడా తమలో ఎవరూ పట్టించుకోలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము ఎవరి వద్దకు వెళితే ఎలాంటి ఇబ్బందులు వస్తాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే మరికొందరు నేతల తీరు కారణంగా విస్మయానికి లోనవుతూ పార్టీ మారేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో నేతల వైఖరి కారణంగా వైకాపా ఖాతాలో ఉన్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానం కేవలం ఆరు మంది టిడిపి కౌన్సిలర్లు మాత్రమే ఉన్న అధికార పార్టీ తమ ఖాతాల వేసుకోవడంలో పూర్తిగా సఫలీకృతమైంది. నాయకుల నడుమ నెలకొన్న అనైక్యత వైకాపా కౌన్సిలర్లు ఏకంగా 16 మందికి పైగా టిడిపి తీర్థం పుచ్చుకోవడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమయింది. ప్రస్తుతం హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లోని స్థానిక సంస్థల ప్రతినిధుల్లో మెజార్టీ సభ్యులు వైకాపా వర్గీయులే ఉన్నారు. మరో ఏడాదిలోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పార్టీ లో నేతలు నడుమ సఖ్యత కుదరకపోతే టిడిపి ప్రాబల్యం మరింత పెరిగిపోతుందని వైకాపా నాయకులే కొందరు పేర్కొంటున్నారు. నేతలు నడుమ నెలకొన్న అసంతృప్తిని పార్టీ అధిష్టానం జోక్యం చేసుకొని చల్లారుస్తుందా.. లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## అభివృద్దే మా నినాదం- సంక్షేమమే మన విధానం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ విధానమని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల గ్రామములో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా కలియతిరిగారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. జగన్ హయాంలో అప్పుల పాలైన ఆంధ్ర ప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుంది అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సారధ్యంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల ప్రజా మోదం లభించిందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సవిత వెల్లడించారు. ఏడాది పాలన సూపర్ సక్సెస్ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా మరిన్ని ప్రజలకు ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతకుముందుగా టిడిపి నాయకులు లింగాల మండల ఇంచార్జ్ విశ్వనాధ్ రెడ్డి,లింగాల మండలం టిడిపి సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డి, అమర్, టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రి సవితను, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి లను దుశ్శాలవాలతో,పూలహారతో ఘనంగా సత్కరించి, పూల బొకేలు అందజేసి వారిని ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ ను పరామర్శించిన వైయస్ షర్మిల

ప్రజాభూమి, వేంపల్లె



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పరామర్శించారు. గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న వైయస్ షర్మిల తులసిరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వైయస్ షర్మిల ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం శాలువ కప్పి సన్మానించారు.

అనంతరం ఆమె ఇడుపులపాయ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ , ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి, రాజు, పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లె గ్రామంలోని కమ్యూనిటీ భవనంలో నియోజక వర్గపు ఎం ఆర్ పి ఎస్, ఎం ఈ ఎఫ్ నాయకత్వం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను రాష్ట్ర సీనియర్ నాయకులు కోళ్ల భాస్కర్, ఫైర్ రామకృష్ణ, రామాంజనేయులు, సూరి, బోనాల గోపాల్, కోడి మూర్తి శ్రీరాములు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు చేసిన పద్మశ్రీ పురస్కారగ్రహీత అభినవ అంబేద్కర్ మాదిగ జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా తన సాటి కులం చేతిలో అనాదిగా మోసపోయిన విధానం గురించి నేతలు వివరించి చైతన్య పరచడం జరిగిందన్నారు. కార్యక్రమం లో వెంకట స్వామి అగ్రహారం రవి, హరి ,రామచంద్ర స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి -సిఐటియూ విస్తృత ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికుల సమస్య పరిష్కారం కోసం ఈ నెల 9వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నేతలు కోరారు. ఇందులో భాగంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూముకుంట పారిశ్రామిక వాడలో పలు గార్మెంట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సమ్మె చేపట్టడానికి గల కారణాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, దేశంలో ఉన్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేసి 8 గంటల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే బోనస్, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఉద్యోగ భద్రత, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్లందరిని రెగ్యులర్ చేయాలని కోరార్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, హిందూపురం సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, సిఐటియు నాయకులు లక్ష్మయ్య, బైలప్ప, హిందూపురం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నారాయణ, రంగనాథ్, గంగ మూర్తి, చిన్న, వినోద్, గౌతమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాని కోల్డ్ స్టోరేజ్ లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి కి సంబంధించిన హిమాని కోల్డ్ స్టోరేజ్ లో సోమవారం అనంతపురం కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్పీ ప్రసాద్, సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో హిమాని కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ చేసిన చింతపండు బస్తాలను క్షుణంగా పరిశీలించారు. అదేవిధంగా కోల్డ్ స్టోరేజ్ కు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్ నిల్వ సామర్థ్యం, లైసెన్స్, జిఎస్టీ రికార్డుతో పాటు ప్రతి సంవత్సరం లావాదేవీలు గురించి తెలుసుకున్నారు. కోల్డ్ స్టోరేజ్ తనిఖీలు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న విలేకరులు సంఘటనా స్థలానికి వెళ్లి విజిలెన్స్ తనిఖీలు పట్ల అధికారులను అడగ్గా సాధారణ తనిఖీల్లో భాగంగా హిందూపురంలో అన్ని కోల్డ్ స్టోరేజీలు తనిఖీ చేయడం జరుగుతోందని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా వైసీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా పార్టీలో చురుగ్గా వ్యవహరించడంతోపాటు మంగళవారం నాడు పెద్ద ఎత్తున దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సంబంధించిన కోల్డ్ స్టోరేజ్ ను విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయంగా మారింది.

## వైఎస్ఆర్ జయంతిని జయప్రదం చేయాలి

ప్రజా భూమి, కామవరపుకోట

వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 8:00%ఖఎ% గంటలకు కామవరపుకోట కొత్తూరు బస్ స్టాండ్ సెంటర్ లో గల వైస్సార్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని మండల అధ్యక్షులు ర్యాంకుల సత్యనారాయణ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చింతలపూడి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ కంభం విజయరాజు రానున్నట్లు చెప్పారు. కార్యకర్తలు, నాయకులు, పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.



## దొరమామిడిలో సుపరిపాలన తొలి అడుగు

ప్రజాభూమి.బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం మండలంలోని దొరమామిడిలో "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమం నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసినేరుగా ప్రజల వద్దకు వెళ్ళి, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిగా చేయడమే కాకుండా, రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో దూసుకు వెళ్తుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ప్రజల వద్ద ఎదురవుతున్న సమస్యలను నేరుగా మై టిడిపి యాప్ ద్వారా సమస్య ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, కాకర్ల సురేష్, యండ్రప్రగడ శ్రీనివాస్, గద్దె అబ్బులు, మద్దిపాటి శ్రీను, పఠాన్ రసూల్,సున్నం పోసిలరావు,పద్మరాజు, సోదేం దుర్గరావు, కారంపూడి నరేద్రబాబు, ఇబ్రాహమ్,కారింగి మనోజ్,దువ్వెల దుర్గారావు,కుంజా గంగుల,మల్లయ్య, పఠాన్ యాకు,రాంబాబు, పాకిరా మణికంఠ, ముచ్చిక కృష్ణ, పాల్గొన్నారు

## అలుపెరగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

### ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ సభలో మండల బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ.

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.



ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాట యోధుడని పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. స్థానిక అరుంధతి కాలనీ బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ, మంద కృష్ణ మాదిగ జన్మ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా ఆలుపెరుగని పోరాటం చేసి, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాలకు సమన్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ వలన సాధ్యమవుతుందని ఆ దిశగా కూటమి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి, జగజీవన్ రావ్ విగ్రహం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొబ్బర ఎలిషా, తెల్లం దేవరాజు, బీసీ, ముస్లిం మైనారిటీ నాయకులు ఎం ముసలయ్య, షేక్ ఇమామ్, షేక్ బాజీ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిడిపి గంగారావు, ఉండ్రాజవరపు పెంటయ్య, చిడిపి కుటుంబరావు, నక్కా శివాజీ, దొండపాటి నాగేంద్ర, జాలపర్తి నాగు, దొండపాటి బాలు, మర్రి దుర్గాప్రసాద్ అరుంధతి కాలనీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి.



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ మరియు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు,డప్పులతో ఎమ్మెల్యే ని ఎమ్మార్పీఎస్ నాయకులు సాదరంగా ఆహ్వానించారు.ముందుగా బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి ఎమ్మెల్యే పులా మాలలు వేశారు.అనంతరం నాయకులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ ను గ్రామస్థులు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కట్ చేసి మాదిగల రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ పార్టీ మందకృష్ణ మాదిగ చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,గ్రామస్థులు,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి (సి పి ఎం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కార్మిక హక్కులు చట్టాలు పరిష్కంగా అమలు చేయాలని చెప్పి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా కార్మిక హక్కులకు వ్యతిరేకంగా తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ, జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు కార్మికులకు వ్యతిరేకంగా జరిగే ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్ ల రూపంలో తీసుకురావడం అన్యాయమని, కావున ఈ సమ్మెకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతునిస్తుందని గ్రామాల్లో ఉన్న కార్మికులందరూ ఉపాధి కార్మికులు, రైతులు కూలీలు కష్టజీవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోయం.చినబాబు, పూనెం.ప్రదీప్ కుమార్, పోడియం శ్రీరామ్మూర్తి తోడం రాజు, కారం సత్తిబాబు, గొంది దారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి

### ( జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గోదావరి, శబరి నదుల పరివాహక ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలు వరదల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎటపాక, కూనవరం, చింతూరు, వి ఆర్ పురం మండలాల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గోదావరికి ప్రథమ హెచ్చరిక, శబరి నదికి రెండవ ప్రమాద హెచ్చరికకు వరద వచ్చే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనీ, ప్రజలకు అప్రమత్తత కల్పించాలనీ, అధికారులు సమన్వయంతో ముందస్తుగా స్పందించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం.

### పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 15 అర్జీల స్వీకరణ.

### జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం ప్రజా భూమి



ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 15 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం ప్రజాభూమి



సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 165 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై న వీక్షించాలన్నారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడి అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందాను అనే సమాధానం ఇచ్చేలా సమస్యను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర్రావు, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, డిపిఓ ఎన్.రామ్నాథ్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కడుపు మంటతో ఎమ్మెల్యే పై విమర్శలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మాజీ ఎమ్మెల్యే కి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కడుపు మంటతో, నియోజకవర్గ%శీ%లో డెవలప్మెంట్ చేయిస్తున్న మా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై మీరు ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని, టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు అన్నారు. స్తానిక రేఖపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు అధ్యక్షతన సోమవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మీ వైసిపి పార్టీ నాయకులకు మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెంచిన పెన్షన్ 4000 రూ ఇవ్వటం జరిగిందని, మీ వైసిపి ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచానికి ఐదు సంవత్సరాలు పట్టిందని, మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి ఒక కుటుంబానికి మూడు గ్యాస్ లు అన్నము అన్నా మాట ప్రకారం మూడు గ్యాస్ లు ఇస్తూన్నాము, అలాగే చదువుకునే విద్యార్థులు ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మా ఎమ్మెల్యే చనిపోయిన డెడ్ బాడీ తీసుకురావటానికి పెద వాళ్ల బాధను చూసి చలించి పోయి ఎమ్మెల్యే సొంత కారును అంబులెన్స్ గా మార్చి, ఇప్పటివరకు 114 మంది చనిపోతే వారినీ కాకినాడ, రాజమండ్రి, నర్సీపట్నం తదితర హాస్పటల్ నుంచి వారి గ్రామాలకు చేర్చడం జరిగిందని అన్నారు. ఈ విధంగా పెద ప్రజలను ఆదుకోవటం జరుగుతుందని, మీ వైసిపి పార్టీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సర కాలం లో రోడ్లు వేయలేని పరిస్థితి మీది, మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధి మీద దృష్టి పెట్టి గుంతలు పూడ్చడంలో భాగంగా రంపచోడవరం సబ్- డివిజన్లో భాగంగా 62.72 కిలోమీటర్స్ కి 1.926 కోట్లు మంజూరు చేశారనీ, అలాగే చింతూరు సబ్- డివిజన్లో లో సుమారు 1.70 కోట్లు తో గుంతలు పూడ్చడం జరుగుతుందనీ, వరి కొనుగోలు కేంద్రాలు ద్వారా ఈ సంవత్సరములో కొత్త మార్పుకు ప్రభుత్వం శ్రీకారం చేసిందనీ, వరి కొన్న రోజునే డబ్బులు వారి ఖాతాలో పడిపోయాయనీ తెలిపారు. గత ప్రభుత్వం మాదిరి సంవత్సరం మొత్తంగా పడేవి కాదు, మా మంచి ప్రభుత్వం వచ్చిన వెంటనే డబ్బులు వేసింది, ఈవిధంగా మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే మీ వైసీపీ నాయకులకు కళ్ళకు కనబడటం లేదా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాళ్ళ రంగారెడ్డి జడ్పిటిసి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, మామిడి రాజు, ముత్యాల రమేష్, ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద పోలవరం నిర్వాసితుల ధర్నా!


ప్రజాభూమి, వి.ఆర్.పురం.




పలు సమస్యలపై మండల సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముంపుతో సంబంధం లేకుండా సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం వర్తింప చేయాలని, కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి యువకులకు ఆర్%డ%ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని, రేఖపల్లి, అన్నవరం, ఉమ్మడివరం, గుర్రంపేట, నూతిగూడెం, చిన్నమట్టపల్లి, సున్నంవారిగూడెం, మొద్దులగూడెం, జల్లివారిగూడెం, రెడ్డిగుంపు గ్రామాలను ముంపు జాబితాలో చేర్చి సర్వే చేయాలని స్థానిక తహసీల్దారును కోరడం జరిగింది. 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాలకు కేటాయించినటువంటి పునరావాస కాలనీలు భైరవపట్నం, కన్నాయిగూడెం, రాంగోపాల్ పురం, తాడువాయి, విస్సాపురం, రామన్న గూడెం, కాలనీలలో ఇంకా అన్ని సౌకర్యాలు కల్పించలేదని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి తోపాటు మిగిలిపోయిన ఇళ్లను నిర్మించవలసి ఉందని, ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్ సరస్వతి కి మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, కారం.సుందరయ్య, మండల కమిటీ సభ్యులు పో డియం శ్రీరామమూర్తి , తోడం.రాజు, వడ్లది. రమేష్, గుండుపూడి లక్ష్మణరావు, కమ్మసిచ్చు సత్యనారాయణ, పులి బుజ్జి, కారం సత్తిబాబు, సీరపు తాతబాబు, గొర్రె రాజు, పీసా నాయకులు వేటకాని.సూరిబాబు, సారా.పాండురాజు, కారం.రాముడు, పోవడం అనిల్, గొంది.దారయ్య,విఖాదర్, వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి రైతులు యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రంలోని వడ్డీగూడెం పంచాయితీ బీసీ కాలనీలోనీ దళితవాడలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఎం.ఆర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంనీ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు మోదుగ వెంకన్నబాబు, గడ్డం కృపారావు మాదిగ వారి కుల ప్రతిక అయిన జండాను ఆవిష్కరించి, కేకు కటింగ్ చేసి అందరికి పంచి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి మంద కృష్ణ మాదిగ తన కుటుంబానికి దూరమై ఆరోగ్యం కోల్పోయి తిండి ఉన్నా లేకపోయినా, జనాలను రోడ్ల మీదకు తీసుకుని వచ్చి, అంబేద్కర్ చెప్పినట్లు సమీకరించు బోధించు పోరాటం చెయ్ ఇవన్నీ కూడా ఏ రోజు మార్గం తప్పకుండా అదే పద్ధతి ఫాలో అవుతూ, అంబేద్కర్ స్ఫూర్తిని ఆయుధంగా పెట్టుకొని, ఎస్సీ వర్గీకరణ కోసం అకుంఠిత దీక్షతో పోరాడిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని అన్నారు. ఆయన అకుంఠిత దీక్ష పోరాట ఫలితమే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ వర్గీకరణ జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ విజయాన్ని రిజర్వేషన్ల రూపంలో అందిపుచ్చుకొని, మీ మీ సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడాలని, చదువుతోనే భవిష్యత్తు బాగుంటుందని, కాబట్టి పోరాడి సాధించిన దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క యువకుడు ఈ అవకాశాన్ని మీ బంగారు భవిష్యత్తుకి అనుగుణంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు, బొర్రా నరసింహారావు, బిరక ప్రకాశరావు, సిద్దు, మామిడి రాజు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ములకలపల్లి సరోజిని, మోదుగు నాగేశ్వరరావు, సుధాకర్, బింగి విష్ణు మూర్తి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ్యులు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన తండ్రి కొణిదెల వెంకటరావును లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు చేసిన రవి కృష్ణ తమ్మా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూకొణిదెల వెంకటరావు, అంజనాదేవి జనసేవా సంఘం అధ్యక్షుడు కరణం సూరిబాబు మరియు ఉపాధ్యక్షుడు బొజ్జ రామ్ ప్రసాద్ పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు మరల పునఃరావతం కాకుండా తగు చర్యలు తీసుకుని అసభ్య వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా వనమహొత్సవం, మొక్కల పంపిణీ





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం వైఎస్ఆర్ గార్డెన్స నందు గల భాష్యం స్కూల్లో జూలై 7వ తారీకు వనమహొత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ బొజ్జా కుమార్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మొక్కల యొక్క విశిష్టతను వివరించి,పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.పాఠశాల ప్రిన్సిపాల్ పోలిపర్తి వేణు మాట్లాడుతూ ఆషాడమాసం ప్రారంభంలో వచ్చే ఈ వనమహొత్సవాన్ని ప్రతి సంవత్సరం భాష్యం పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తామని మొక్కల వల్ల ఉపయొగాలు,అలాగే మొక్కలు నాటడం పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులు అలవర్చుకోవాలని పర్యావరణాన్ని రక్షించడం మన కర్తవ్యం అని అన్నారు.అనంతరం పాఠశాల హెచ్ఎం అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబందితో కలసి వనమహొత్సవం ర్యాలీని నిర్వహించారు.వైయస్సార్ గార్డెన్స్ నందు ఇంటి ఇంటికి వెళ్ళి మొక్కలను పంచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పడా ఆఫీస్ గ్రీవెన్స్ సెల్ నందు జగ్గయ్య చెరువు కాలనీ సమస్యలపై వినతిపత్రం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పడా ఆఫీస్ గ్రీవెన్స్ సెల్ కు పట్టణ పరిధిలో ఉన్న జగ్గయ్య చెరువు కాలనీ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ముఖ్య సమస్యలు వీధిలైట్లు సరిగ్గా పని చేయటం లేదు మున్సిపాలిటీ ద్వారా 50 కొత్త స్తంభాలు వేయించుగా పబ్లిక్ ద్వారా 30 స్తంభాలు చేయించడం జరిగింది.సుమారు 120 లైట్లు కొత్త లైట్లు పడతాయని వెంటనే స్పందించి ఏవలిసిందిగా కోరడం జరిగింది.పాత ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ వెనకాల రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రోడ్లు వేయాలని కోరడం జరిగింది.జగ్గయ్య చెరువు కాలనీ ఏరియాలో రోడ్డు ఇరువేపుల ఆక్రమణ చేయడం వలన బస్సులు కారులు తిరగడానికి ఇబ్బందికి గురవుతున్నాం అని,సుమారు స్కూల్ బస్సులు 40 బస్సులు జగ్గయ్య చెరువులో తిరుగుతున్నాయి.సొంత కారులో 70 ఉన్నవాళ్లు ఉన్నారని సుమారు 8 వేల జనాభా ఉన్న ఏరియా కాబట్టి ఇరువైపులా ఖాళీ చేయించాలని కోరడం జరిగింది.ఈ విషయాలపై పడా చైర్మన్ మేడం స్పందించి తక్షణమే సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, కౌన్సిలర్స్ కావడ పోచయ్య,బండి రవి,గాది కోటేశ్వరరావు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర నగర్ లో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు



### వృద్ధులకు చీరలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్ల పిఠాపురం టౌన్ మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆదేశాల మేరకు ఇందిరానగర్ వార్డులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెదపాటి బాల సమక్షంలో మంద కృష్ణ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డులో గల నిరుపేదలకు చీరలు పంపిణి చేసి, కేకు కటింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో నామ దొరబాబు, కోరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, బంగారు బాబు మసకపల్లి రాజ మట్ట గణేష్, వార్డులో గల శ్రేణులు సగరం అప్పన్న, కాకడ చిన్నబ్బాయి, పెదపాటి వీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం


ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సూచనల మేరకు మున్సిపల్ ఫోర్ లీడర్ అల్లవరం నగేష్ ఏడో వార్డు 9వ వార్డులో సుపరి పరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెనింగ్ లోప్రజలు పాలకులు ఒకటే అన్న భావాన్ని ప్రజలలో బలంగా నాటేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది ఈ నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది జూలై రెండవ తేదీ నుంచి ప్రారంభమయ్యే సుమారు నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు 50 కుటుంబాలను కలుసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు ప్రభుత్వం నుంచి ప్రజలు ఆశిస్తున్న ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొరుప్రోలు శ్రీను పెద్దపాటి బాల కృష్ణ శ్రీను సత్యనారాయణ సుబ్బారావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పి జి ఆర్ ఎస్ లో పిడిఏ.చైత్ర వర్షిని కి నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు సేకరించారు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అధారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 46 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -10, మునిసిపాలిటీ-17, పిఆర్ - 6,ఇతరములు -13 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మునిసిపల్ కమిషనర్ కనకారావు పిఠాపురం మరియు కొత్తపల్లి తహసీల్దార్లు, లు.మూడు మండలాల ఏం పి డి వో లు తదితరులు పాల్గొన్నా

## రమణాశ్రమం లో శ్రీ ఆపిత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే లు

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఆంధ్ర అరుణాచలంగా ప్రసిద్ధిగాంచిన ప్రత్తిపాడు మండలం, రాచపల్లిలో వెలసిన (రమణాశ్రమం) శ్రీ అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయంను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



రామకృష్ణారెడ్డి లు కలిసి దర్శించుకున్న శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా వివిధ హెూమాలు, మహా శివ భక్తులైన 63 మంది నాయనార్ల విగ్రహాల ప్రతిష్టామహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 63 మంది నాయనార్లపై ముద్రించిన పుస్తకావిష్కరణ సభలో వారు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేసత్య ప్రభ మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందంగా, సంతోషం గా ఉందని ఇది మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## అరుణాచ్చలేశ్వర నాయునారుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**పాల్గొన్న బి జె పి రాష్ట అధ్యక్షులు పోకల వంశీ మాధవ్**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, ఆలయ కమిటీ ఘనంగా ఆహ్వానం**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో అరుణాచలేశ్వర నాయనార్లు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుల సత్యప్రభ ఆహ్వానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ సోమవారం విచ్చేసారు.ఆయనకు కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ,ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు కి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు తో పాటు బి జె పి కాకినాడ పూర్వ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ , కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం టౌన్ మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యవసాయ శాఖ కమిటీ మెంబర్ రెడ్డి వరలక్ష్మి , ప్రత్తిపాడు మండల అధ్యక్షులు కంద వీర స్వామి , ఏలేశ్వరం టౌన్ మాజీ అధ్యక్షులు రెడ్డి లోవరాజు, కాకినాడ జిల్లా ఎక్సిక్యూటివ్ మెంబర్ గట్టి వెంకట రమణ , కాకినాడ జిల్లా ఎస్ టీ సెల్ చైర్మన్ కించ జోగి రాజు, జగ్గంపేట భారతీయ జనతా పార్టీ ఇంచార్జి సాహితీ వర్మ , కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు , ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మె ను విజయవంతం చేయాలి

**సిపిఎం, సి ఐ టీ యు, ఎ ఐ టీ యు సి ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఈనెల 9 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ సిపిఎం, సి ఐ టి యు, ఏఐసిసి టి యు ఆధ్వర్యంలో సోమవారం ఏలేశ్వరం మండలంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ నాలుగు కోడ్లు రద్దు చేయాలని, కార్మికులకు నెలసరి కనీస వేతనం 26 వేల రూపాయలు,రైతులు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆటో అమాలి భవననిర్మాణ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ క్వారీ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్యోతుల సత్తిబాబు, కార్యదర్శి గొర్ల శివ, తోట రాంబాబు, పులగం కాటమస్వామి, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, ఏఐసీసీ టి యు రాష్ట్ర నాయకుడు ఏగుపాటి అర్జున్ రావు, మండల నాయకుడు గుర్రం వీరబాబు, అంగన్వాడి మండల అధ్యక్షురాలు కే సునీత, గండి వెంకట్రావు, బొడంపర్తి వీరబాబు ఉన్నారు.

## నిధుల దుర్వినియోగం పై పోతులూరు సర్పంచ్ బొండు రాంబాబు చెక్ పవర్ రద్దు

### జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



పంచాయతీ నిధుల ఖర్చుకు సంబంధించి సరైన బిల్లులు లేని కారణంగా,నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై ప్రత్తిపాడు మండలం పోతులూరు సర్పంచ్ బొండు రాంబాబు చెక్ పవర్ ను రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటికే ఇచ్చిన షోకాజు నోటీసుకు సంజాయిషీ ఇవ్వక పోవడంతో చెక్ పవర్ ను మూడు నెలల పాటు రద్దు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పోతులూరు పంచాయతీలో నిధులు ప్రక్కదోవ పట్టించి అనేక అవకతవకలు పాల్పడ్డారని అదే గ్రామానికి చెందిన బర్ల చక్రం, పంచాది వీరబాబు ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై డిఎల్పివో తదితర ఉన్నతాధికారులు విచారణ నిర్వహించారు. దీంతో వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్పంచ్ బొండు రాంబాబు చెక్ పవర్ ను రద్దు చేశారు.చెక్ పవర్ ను రద్దు చేయడమే కాకుండా పరిపాలనా సౌలభ్యం కోసం ప్రత్తిపాడు డిప్యూటీ ఎంపీడీవో కెవివిఎస్ కాశీ విశ్వనాధంకు చెక్ పవర్ ఇచ్చినట్లు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) వి. రవికుమార్ ఇచ్చిన ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆ సమయాల్లో పనిచేసిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బి శ్రీనివాస్,బి కామరాజు,బి నాగమణి కూడా ఉన్నారు.

## లింగంపర్తి లో ఘనంగా భారత ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో భారత దేశ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి తో పాటుగా మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడిగా మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు



చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం. జనసేన. ఎన్డీఏ కూటమి నాయ కులకు వారు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు, జనసేన నాయకుడు పెంటకోట మోహన్ ఎమ్మార్పీఎస్ నాయకుడు అనంతారపు రాజు కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలుపుతూ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన చింతలూరు నూకాలమ్మ

ప్రజా భూమి ఆలమూరు



ఆషాడ మాసం సందర్భంగా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారు శాకాంబరీ దేవిగా సోమవారం దర్శనమిచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శాకాంబరి ఉత్సవాల్లో అమ్మవారి నామ నక్షత్రమైన అనురాధా నక్షత్రం ఉన్న సోమవారం నాడు అమ్మవారిని వంగ, బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, సొర, బీర, గుమ్మడి బంగాళదుంప, కందదుంప, క్యాప్సికమ్, క్యాబేజీ, బీన్స్, క్యారెట్, అరటి వంటి వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని సైతం వివిధ కూరగాయలు, ఫల, పుష్పాలతో అలంకరించారు. శాకాంబరిగా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారంతా భక్తి తన్మయత్వంతో పులకితులయ్యారు.ఒకప్పుడు దుర్గమాసురుడనే రాక్షసుడి కారణంగా లోకంలో కరువుకాటకాలు ప్రబలాయని, ఆ సమయంలో దేవతల ఆరాధనను మన్నించిన అమ్మవారు శతాక్షి దేవిగా అవతరించి జీవరాశులన్నింటికి అవసరమైన ఆహారం, కూరగాయలు, పాడి పంటలు. జీవజలాలు ఆమె శరీరం నుంచి అందించి పెంచి పోషించిందని, జీవులకు అవసరమైన శాకాలను సృష్టించినందుకుగాను నాటి నుంచి అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజించడం అనవాయితీ అని, ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న వారికి అన్న పానీయాలకు లోటు లేకుండా ఆశీర్వదిస్తారని పండితులు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి మాట్లాడుతూ చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందిస్తున్న వారిని అభినందించారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

## -మోకాళ్లపై పిడిఎస్ యూ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించి పెండింగ్లో ఉంచిన ఫీ రియంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ రూ.6400 కోట్లు విడుదల చేయాలని కోరారు. అలాగే పీజీ విద్యార్థులకు ఉరితాడుగా మారిన జీవో నెంబర్.77 ని రద్దు చేసి ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సత్యసాయి జిల్లాలో ఫుడ్ పాయిజన్ జరిగిన కూడా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సమంజసం కాదన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, ఎలాంటి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ నెల 10వ తేదీన చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమేష్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి భగత్ రాజా, జిల్లా కమిటీ సభ్యులు అనుదీప్, నాగేంద్ర, సాయిరాం, జగదీష్ పట్టణ నాయకులు మహేష్, విన్నీ, సంతోష్, గణేష్, అనిల్, బాలాజీ, ఉబేదుల్లా, దివాకర్, మనోజ్, సంతోష్, లిఖిత్, లక్ష్మీపతి, నవ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి.

ప్రజా భూమి, లేపాక్షి



ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కోడిపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంవత్సర కాలం లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రజలకు వివరించారు. తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తల్లికి వందనం నిధులను హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజున తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులు, బ్యాగులు, విద్యా సామాగ్రిని అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, నాయకులు జయకృష్ణారెడ్డి, మురళి, హరి, శ్రీరామిరెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, బిజెపి బదిరి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# లేపాక్షి సర్పంచ్ భార్యను పరామర్శించిన వైకాపా నేతలు.

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ భార్య రూతమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రి నుండి ఆమె వచ్చిందన్న విషయం తెలియగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత కొండూరు వేణుగోపాల రెడ్డి, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, వైకాపా రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి తదితరులు సర్పంచ్ ఆదినారాయణ స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు సర్పంచ్ ఆదినారాయణ కు తెలిపారు. వారి వెంట పట్టణ వైకాపా అధ్యక్షులు నాగరాజు, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, నాయకులు నవీన్ రావ ణ్, ఫారూఖ్ ఖాన్, ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

# లేపాక్షి లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పులమతి నారాయణ , పంచాయతీ నరసింహులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఇంతవరకు ఒక వర్గం వారికి లాభం చేకూరిందన్నారు. ఆ వర్గం వారే ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించారన్నారు. ఈ నేపథ్యంలో మందకృష్ణ మాదిగ ఎస్సీలకు సమాన లబ్ధి కలగాలన్న ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు ప్రారంభించారన్నారు. ఆయన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. ఇప్పుడు ఎస్సీ లందరికీ సమానంగా అవకాశాలు లభిస్తున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని విజయవంతం చేయండి

## పుట్లూరు వైయస్సార్సీపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి.



ప్రజాభూమి, పుట్లూరు.

నేడు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పుట్లూరు మండల కేంద్రంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి పుట్లూరు మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శైలజనాథ్ హాజరవుతున్నారని కావున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# కరెంటు వైర్ల ప్రమాదం నుంచి రక్షించండి: సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు కరెంటు వైర్లు కిందికి వేలాడుతూ ఉండడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని కావున వాటిని వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నందు విద్యుత్ అధికారులకు సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగామండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ పుట్లూరు గ్రామంలో మాల, కాలనీలో ఇళ్ల పైన కరెంటు వైర్లు రెండు అడుగుల లోపే ఉన్నాయి. చిన్నపాటి వర్షం, గాలి, వచ్చిన ఇంటికి కరెంటు వైర్లు తగులుతూ ఉండడం వలన ఇంటికి కరెంటు వచ్చే అవకాశం ఉన్నందనీ. అలాగే వేప చెట్టు కొమ్మలు తగిలి గాలికి అగ్గి మెరుపులు వస్తున్నాయి. కావున కరెంట్ అధికారులు వెంటనే స్పందించి కరెంటు అపాయం జరగక ముందే కాలనీవాసులను రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో రాజు, పెద్దన్న, దావీదు, దేవరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జన్మ దిన వేడుకలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల సూర్యనారాయణ వ్యక్తిగత కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. తదుపరి రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించారు. తదుపరి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలను తిరిగి ధర్మవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా తప్పక వస్తాడని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయలపల్లి సుజాత, సాహెబ్బి ,పద్మావతి, బోడగల గిరిధర్, నారాయణస్వామి, గంధమనేని నారాయణస్వామిపాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం

ప్రజాభూమి, పుట్లూరు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆలూరు సాంబశివారెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇప్పటికే ఆయన ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యార నీ పుట్లూరుమండలం ఎంపీపీ భూమి రెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురంలోని ఆయన నివాసంలో పుట్లూరుమండలంలోని వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులతో కలిసి ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి, హర్షాతిరేకాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సోమవారం గుంతకల్లు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని స్థానిక హంపి రెడ్డి భవనం (సిపిఎం కార్యాలయం)వద్ద సిఐటియు నాయకులు నరసయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ పట్టణంలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ సర్కిళ్లు, మార్కెట్, పాత గుంతకల్లు, టీవీ స్టేషన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు ,జగదీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జులై 9 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు. కేంద్రంలో మూడవ సారిఅధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు,కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇతర డిమాండ్లపై జరుగు సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఐటియు నాయకులు బి. శ్రీనివాసులు, మారుతి ప్రసాద్,జగ్గిలి రమేష్, ఎస్కేయం బాష, పీరా, తిమ్మప్ప సురేంద్ర, షబ్బీర్, రాము నాయక్, రంగనాయకులు, హరి, రవి,నాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# 31న జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలో ఈనెల 31వ తేదీన జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని శివానగర్ శివాలయం దగ్గర నుండి తేరు బజార్,అంజిమాన్, సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి ,గా పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, ప్లంబర్స్ కార్మిక సంఘం నాయకులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్,ఆంజనేయులు, సుబ్బు,రామక్రిష్ణ, చిన్న, జనార్ధన్,మహిళా సమైక్య లలితమ్మ, లింగమ్మ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ,ఈ జిల్లాలో అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈకావున ఈ మహాసభలకు జయప్రదం మీ వంతు ఆర్థిక సాయం అందించి జయప్రదం చేయాలని తెలియజేశారు.

# 31న జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలో ఈనెల 31వ తేదీన జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని శివానగర్ శివాలయం దగ్గర నుండి తేరు బజార్,అంజిమాన్, సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి ,గా పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, ప్లంబర్స్ కార్మిక సంఘం నాయకులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణ,తాజ్,ఆంజనేయులు, సుబ్బు,రామక్రిష్ణ, చిన్న, జనార్ధన్,మహిళా సమైక్య లలితమ్మ, లింగమ్మ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ,శ్రీ సత్య సాయి జిల్లాలో చాలా వెనుకబడిన జిల్లా కరువు కోరల్లో నిత్యం నలిగిపోతున్న జిల్లా నిత్యం వలసలు, రైతాంగ ఆత్మహత్యలు జరుగుతున్నటు వంటి జిల్లా ఈ జిల్లాలో అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున ఈ మహాసభలకు జయప్రదం మీ వంతు ఆర్థిక సాయం అందించి జయప్రదం చేయాలని తెలియజేశారు.

# క్యాన్సర్ బాలుడికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని త్యాగరాజనగర్ లో నివాసముంటున్న హిదయతుల్లా, సల్మా ల మూడేళ్ల కుమారుడు అదన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో డబ్బు అవసరం ఉండడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండగా ఈ విషయం తెలుసుకున్న ఏహెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులు వెంటనే తోటి స్నేహితుల సహకారంతో రూ. 33,150 సేకరించి సోమవారం తల్లిదండ్రులకు అందజేశారు. ఈ ఆర్థిక సహాయంతో వ్యాధి నయం కాదని, అలా ఎవరూ అనుకోకుండా తమకు తోచిన సహకారం అందజేయాలని ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అందరూ సహకారం అందిస్తే ఆ చిన్నారి ఆరోగ్య సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. అదన్ ఆరోగ్యం కుదుటపడి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఫౌండేషన్ సభ్యులు ఆకాంక్షించారు. అవుతుంది ,ఈ సహాయం వల్ల అదన్ అనే బాబుకి ఆపరేషన్ సక్సెస్ అయ్యి నిండు నూరేళ్లు సుఖ స ం తో షా ల తో జీవించాలని ..ఇలాంటి కష్టాలనుండి దూరంగా మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుడ్ని మనస్ఫూర్తిగా కోరుకోవాలని ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అదన్ ఆరోగ్యం కోసం సహకారం అందించిన వారందరికీ ఏ హెచ్ ఓ ఫౌండేషన్ అధ్యక్షులు బాలు, సభ్యులు బాలాజీ, బాబా సుహెల్ ,దేవా, ప్రదీప్ , సిద్ధిక్ బాలాజీ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంటల సాగుకు పెట్టుబడి సాయం

## - గుంతకల్లు మండలంలో 'అన్నదాత సుఖీభవ' అర్హులు 10,381 మంది

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:





అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితా విడుదలైంది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. గుంతకల్లు మండల వ్యాప్తంగా 10,381 ఉంది లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. మండలంలో 12వేల కు పైగా రైతులు ఉండగా 10,381 మంది రైతులు ఈ పథకానికి అర్హులుగా ఎంపికయ్యారు. **మూడు విడతల్లో రూ.14 వేలు:** రైతులకు గతంలో కంటే అదనపు లబ్ధి చేకూరేలా కోటవి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కింద రూ.13, 500 అందజేశారు. ఇందులో పీఎం కిసాన్ కింద వేలు, అప్పటి ప్రభుత్వం రూ.7, 500 ఇచ్చింది. ఈ సొమ్ము రూ.20 వేలు చేస్తామన్న కూటం ప్రభుత్వం హామీలో భాగంగా రూ.14 వేలు మూడు విడతల్లో అందించనుంది. దీనికి పీఎం కిసాన్ రూ. 6 వేలు జత అయితే మొత్తం సాయం ముందుగా ప్రకటించిన విధంగా వేలు కానుంది. **10 వ తేదీలోగా ఫిర్యాదు చేయాలి:** చాలామంది రైతులకు భూములు ఉన్న వ్యభిలాన్ లో వివరాలు సక్రమంగా లేవు. భూములకు ఆధార సంఖ్య అనుసంధానం కాకపోవడంతో వీరు వివరాలు అన్నదాత పోర్టల్ లో కనిపించడం లేదు. కొందరు రైతులు చనిపోవడంతో వారి వారసుల పేర్లు నమోదు కాలేదు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విబ్లాంలో పేర్లను సరిచూసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించి ఈనెల 10వ తేదీలోగా ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. **మరిన్ని రైతుల సమాచారం పరిశీలన:** వెబ్ ల్యాండ్ లో గత ఏడాది నమోదైన వారందరినీ అర్హులుగా గుర్తించారు. ప్రస్తుతం గుంతకల్లు మండలంలో 10,381 మంది లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. ఆధార్లోని వివరాలతో సరిపోని సమాచారం సంబంధించి మరికొంతమంది వివరాలు తహశీల్దారుల పరిశీలనలో ఉన్నాయి. అర్హులైన వారంతా లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ప్రజాభూమి


## జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కోనేటి నరసయ్య



ప్రజాభూమి ఒంటిమిట్ట:
కార్మిక, కర్షక, కష్టజీవుల సంఘాల ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతికటిద్దాం ఒంటిమిట్ట మండల కేంద్రంలో కడప జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలు ఆవిష్కరించిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య, కార్మిక సంఘం నాయకులు, ఎస్ నరసింహులు, ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పనికి వారికి మంచి నీళ్లు, పనిముట్లు, సమ్మర్ అలివేన్స్, టెంటు, మజ్జిగ ఒరేయ్ ప్యాకెట్లు ఐదు కిలోమీటర్లు దాటితే రానుపాను చార్జీలు, ప్రతివారం పే స్లిప్పులు ఇచ్చేవారు. ఇప్పుడు అవన్నీ తీసేశారు అడిగితే ప్రతిదానికి పైనుంచి నిధులు రావడంలేదని అధికారులు చెబుతున్నారు అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి బాగుపడాలన్న గ్రామీణ పేదలకు జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. ఎడాదికి 200 పని దినాలు రోజు కూలి 600 ఇవ్వాలన్నారు చనిపోయిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలి ప్రభుత్వ భూములు పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్థానికేతరులు అనర్హులన్నారు. మండలంలో పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు ఆటో కార్మికుల పాల్గొన్నారు.

## తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ చర్చలు జరిపి విద్యార్థులకు రిజిస్ట్రేషన్ జరపాలి

### - మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
విదేశీ వైద్య విద్యని పూర్తిచేసుకుని మన రాష్ట్రంలో వచ్చిన వైద్య విద్యార్థులకు ఒక సంవత్సరం పాటు ఇంటర్ఫేస్ చేసి తర్వాత పెర్మనెంట్ రిజిస్టర్ చేసుకుంటారు. అయితే ఈ మధ్యకాలంలో మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలు చేస్తే కానీ రిజిస్ట్రేషన్ చేయమని చెప్తున్నారని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. సోమవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో విదేశీ వైద్య విద్యార్థులకు ఒక సంవత్సరం చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఈ విషయం మీద మెడికల్ విద్యార్థులు అడిగితే పోలీస్ అమానుషంగా ప్రవర్తించారని ఏపీ మెడికల్ కౌన్సిల్ వాళ్లకు కలవకుండా అడ్డుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కౌన్సిల్ తో చర్చలు జరిపి విదేశీ విద్యార్థులకు మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా కోరడమైనది అన్నారు.

## పాఠశాలలో విద్యార్థులు అభివృద్ధి పరమావధిగా భావించే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం




ప్రజాభూమి పోరుమామిళ్ల :
పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధి పరమావధి గా భావించే రాష్ట్రోపాధ్యాయసంఘంలో సభ్యులుగా చేరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఎస్ టి యు మండల అధ్యక్షులు మూల రవీంద్రబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని అన్ని పాఠశాల లను సందర్శించి ఉపాధ్యాయ సమస్యలపైన మమేకమై వంద శాతం సభ్యత నమోదు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల పరిధిలోని యస్ టియు నాయకులు బి. బాలరాజు ,వాకా చంద్రశేఖర్ , మండల ప్రధాన కార్యదర్శి వివి నారాయణ , మండల ఆర్థికార్యదర్శిటి ప్రదీప్ ,టి ప్రసాద్ ,యం .రామకృష్ణారెడ్డి , ఎల్ రవీంద్రబాబు,టి.వెంకటసుబ్బయ్య, యు.సుబ్రమణ్యం,జి.పీరు భాష , యం.పిచ్చయ్య , పాల్గొన్నారు.


## అట్టహాసంగా మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

### - మండల శాఖ అధ్యక్షులుగా డా.యోగీశ్వర బాబు



ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లె మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించినట్లు వేంపల్లె మండల శాఖ ఛైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పట్టణంలో 2025-2026 సంవత్సరం మానవత నూతన కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా డా. యోగీశ్వర బాబు, ఉపాధ్యక్షులుగా తేజ, కార్యదర్శిగా చైతన్య కుమార్, కోశాధికారిగా శుభాష్ లతో పాటు తదితర విభాగాల కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన అధ్యక్షులు డా.యోగీశ్వర బాబు మాట్లాడుతూ మానవుల పట్ల ప్రేమ, దయ మరియు సహాయ భావనతో సమాజానికి సేవ చేయడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రా రెడ్డి ఆశయాల మేరకు సంస్థ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు కార్యవర్గ సభ్యులు సహకరించాలని కోరారు. నూతన అధ్యక్షుడిని సంస్థ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువతో సత్కరించారు. సలహాదారుల బోర్డు సభ్యులుగా డా.రంగయ్య, డా.రాజారామ్, కవి ప్రసాద్, తిరుమల రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శి కావలి కృష్ణతేజ, రీజినల్ ఛైర్మన్ చల్లా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ ఫారెస్ట్ లో 14 ఎర్రచందనం దుంగలు ఒక కారు స్వాధీనం



ప్రజా భూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం మండలంలోని కమ్మ పాలెం గ్రామ%శీ% ఆంజనేయస్వామి టెంపుల్ సమీప వ్యవసాయ పొలాల్లో, కొందరు పాత ఎర్రచందనం దొంగలు స్మగ్లింగ్ చేస్తున్నారని సమాచారం రావడంతో సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ రేంజ్ అధికారి కళావతి డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు ఆంజనేయస్వామి సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో కొన్ని లైట్లు వెలుగుతున్నట్లు కనిపించాయి అక్కడికి వెళ్లి చూస్తే కొంతమంది పాత ఎర్రచందనం దొంగలను ఒక కారులోకి స్మగ్లింగ్ చేయడానికి రెడీగా ఉంచారు వెంటనే అప్రమత్తమైన సిద్ధవటం అటవీశాఖ అధికారులు ముగ్గురు స్మగ్లర్లను ఒక కారును 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి వాటి బరువు 193 కేజీలు. ముగ్గురు ముద్దాయిలుఅరెస్ట్ చేసి తిరుపతి యాంటీ స్మగ్లింగ్ స్పెషల్ కోర్టుకు హాజరుపరచినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలోబి పెంచల్ రెడ్డి , ఎఫ్బి ఓ మధు, ఏ బి ఓ హైమావతి మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)
పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం పులివెందుల డివిజన్ ఏరియాలోని కోవరగుంట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి,ప్రతూషా ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిణి ఆర్. ప్రసన్నలత ఆధ్వర్యంలో సోమవారం కోవరకగుం టపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఎత్తు,బరువు, ఛాతి కొలతలు, రక్తపరీక్ష నందు హిమోగ్లోబిన్ శాతంపరిచరించడం పరీక్షించడం జరిగిందన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత పై బ్రష్ టెక్నిక్స్, చేతుల పరిసుభ్రత పై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుభాషిని, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ ఏఐటీయూసీ

### పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ




ప్రజాభూమి పోరుమామిళ్ల :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ, వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 9వ తేదీ జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలకు రౌండ్ టేబుల్ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం కేశవ అధ్యక్షతన అంబేద్కర్ భవనం నందు సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ దేశ సంపదను ఆదా ని అంబానీలకు తాకట్టు పెట్టి అప్పనంగా దేశ సంపదని అప్పజె వటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ప్రతి కార్మికుడు వ్యతిరేకించాలని , లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని, విద్యుత్ కార్మికుల,, అంగన్వాడి ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ , రంగాల కార్మికులకు కనీస వేతనం అమలు అమలు చేయుట కోసం 9వ తేదీ సార్వత్రిక సమ్మెకు ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగ కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పీరయ్య, సహాయ కార్యదర్శి కేశవ, ఆటో కార్మికులు నరసింహులు ,చంద్ర, ప్రభాకర్, హమాలి నాయ కులు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణం విష్ణు, పంచాయతీ కార్మికులు నాగేష్ ,ఆంథోనీ, గురయ్యా, బాలయ్య, చెన్నయ్య, వెంకటసుబ్బయ్య, ఓబులేసు కార్మికులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఉత్సాహంగా టిడిపి సంస్తాగత ఎన్నికలు -కొండమాచుపల్లెలో గ్రామ కమిటీ ఏకగ్రీవం



ప్రజా భూమి ఒంటిమిట్ట :
తెలుగుదేశం పార్టీ సంస్తాగత ఎన్నికలు ఒంటిమిట్ట మండలంలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి, ప్రతి కార్యకర్తకు బాధ్యతలు కట్టబెట్టి పార్టీని మరింత చైతన్యవంతంగా మార్చడానికి ఈ ఎన్నికలు దోహదం చేస్తున్నాయి.ఈ క్రమంలో కొండమాచుపల్లె గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. ఈ ఎన్నికల ద్వారా గ్రామ స్థాయిలో పార్టీకి గట్టి ఆధారం ఏర్పడుతుంది. ప్రతి కార్యకర్తలో కొత్త ఉత్సాహం ఏర్పడి, పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తరించే అవకాశమిస్తుంది. అలాగే ప్రతి సమస్యపై గ్రామ స్థాయి నుంచి పైస్థాయికి సమాచారం వెళ్లే మార్గం బలపడుతుంది.ఎన్నికల కార్యక్రమంలో మండల టిడిపి అబ్జర్వర్ ఈశ్వరప్ప, మండల అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, శ్రీహరి, ఎంపీ రమణ, ఆలూరు వెంకట సుబ్బయ్య, ఎంపీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. గెలిచిన నాయకులకు పార్టీ తరఫున అభినందనలు తెలిపారు. కొండమాచుపల్లె గ్రామ కమిటీలో సాధు శ్రీనివాసులు అధ్యక్షుడిగా, అవ్వారు సుబ్బయ్య ఉపాధ్యక్షుడిగా, సోమ వెంకటరమణ ప్రధాన కార్యదర్శిగా, కృష్ణమూర్తి కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మామిళ్ల వెంకటేశ్వర్లు, మునగపాటి వెంకటరమణ, భీమిశెట్టి వెంకట సుబ్బయ్య కార్యనిర్వాహకులుగా, చందా కేశవులు, చిన్నరాజు, మహేంద్ర కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.ఇక కొత్తమాధవరం గ్రామంలో పోటీ ఏర్పడిన కారణంగా అక్కడి వివరాలను అధిష్టానానికి పంపినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గ్రామ స్థాయి నుంచి పార్టీ పునాదులను బలంగా నిలబెట్టే విధంగా ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని నిర్వాహకులు తెలిపారు

## సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం- టిడిపి నేత రఘునాథ్ రెడ్డి

### - సుపరిపాలనలో తొలి అడుగు



ప్రజాభూమి, వేంపల్లె
సంక్షేమాభివృద్ధి పాలన అందించాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నేత, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో ఆ పార్టీ నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన ఘన విజయాలు, అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం, పరిపాలన దక్షతతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే దిశగా కృషి చేస్తున్నారన్నారు. ఓ వైపు ప్రజలకు సంక్షేమ పాలన, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు వెల్లడించారు. సుపరిపాలన అందిస్తూ కూటమి ప్రభుత్వం తొలి అడుగు పూర్తి చేసుకుందని తెలిపారు. అలాగే నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, శివకృష్ణా రెడ్డి, వేమాకుమార్, మహమ్మద్, గిరి, కొండయ్య, యాసిన్, రాహుల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతిరూపం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ




ప్రజాభూమి, వేంపల్లె
మానవత్వానికి ప్రతిరూపం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ జర్నలిస్టుల కన్వీనర్ ఓబుళరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షులు కెపి. వెంకట రమణ, దొంతు సతీష్ లు తెలిపారు. వేంపల్లె మానవత మండల శాఖ అధ్యక్షులు గా ఎన్నికైన డాక్టర్. యోగేశ్వర బాబు ను కలిసి శాలువ, పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిజియోథెరఫి డాక్టర్ గా రోగులకు సేవలు చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని, అటువంటి వీరికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు గా ఎన్నిక కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. వీరి ఆధ్వర్యంలో పలు మానవత కార్యక్రమాలు నిర్వహించి పేదవారికి అండగా ఉంటూ, వారికి భరోసా కల్పించాలని వారు కోరారు . అనంతరం మండల శాఖ అధ్యక్షులు డాక్టర్. యోగేశ్వర బాబు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అనేది నిజమైన మానవతా విలువలకి నిలువెత్తు ఉదాహరణ అని, సహాయం అవసరమైన వారికి చేయూతగా నిలిచే ఈ సంస్థ, ఆపదలో ఉన్నవారికి ఆశగా, భరోసాగా మారుతుందన్నారు . లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తూ, నిస్సహాయుల జీవితాల్లో వెలుగురేకలు నింపుతుందన్నారు. అటువంటి మానవత సంస్థ కు మండల శాఖ అధ్యక్షులు గా ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## పులివెందులకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### జగన్మోహన్ రెడ్డిని కలిసిన పలువురు వైకాపా నాయకులు

### అందరినీ ఆప్యాయంగా పలకరించిన వైయస్ జగన్



పజాభూమి, పులివెందుల
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత రెండు రోజుల కడప జిల్లా పర్యటన లో భాగంగా సోమవా రం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డి సోమవారం సాయంత్రం బెంగళూ రు నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో ఐదున్నర గంటల కు పులివెందులకు చేరుకున్నారు. అనంతరం ఆయన కాన్వాయి భాకరాపురంలోని మాజీ సీఎం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని హెలిపాడ్ నుండి రోడ్డు కిరువైపులా వైకాపా నాయ కులు కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్యాంప్ ఆఫీసులో ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం వేంపల్లి మండలం లోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకల్లో పాల్గొని తండ్రికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పులివెందుల క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ప్రజల సమస్యలను అడిగి తె లు సు కు ం టా రు. మంగళవారంమధ్యాహ్నం హెలికాప్టర్ లో బెంగళూరుకి బయలుదేరి వెళ్తారు. జగన్ ను కలిసిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యుడు రమేష్ కుమార్ రెడ్డి, కడప నగర మేయర్ సురేష్ బాబు, రాయచోటి మాజీ శాసనసభ్యుడు శ్రీకాంత్ రెడ్డి,మైదుకూరు మాజీ శాసనసభ్యుడు రఘురామి రెడ్డి,సతీష్ కుమార్ రెడ్డి,మనోహర్ రెడ్డి, వరప్రసాద్ లతోపాటు పలువురు వైకాపా నాయకులు జగన్మో హన్ రెడ్డిని కలిశారు. జగన్ పర్యటన దృష్ట్యా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## విద్యుత్ షాక్ తో లైన్ మెన్ శివారెడ్డి మృతి





ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల గ్రామంలో సోమవారం లైన్ మెన్ గంగారపు శివారెడ్డి( 46)విద్యుత్తు షాక్ కు గురై విద్యుత్ స్తంభం పైనే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు ,ఏ ఈ రమేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఒక రైతుకు చెందిన ట్రాన్స్ఫారం ఫీజులు పోవడంతో ఆ రైతు లైన్మెన్ శివారెడ్డికి ఫోన్ చేసి చెప్పడంతో, లైన్మెన్ తోట వద్దకు వచ్చి ఉలిమెల్ల సబ్ స్టేషన్ ఆపరేటర్ కు లైను ఎల్ సి ఇవ్వాలని ఫోన్ ద్వారా తెలిపాడని, లైన్మెన్ వినతి మేరకు ఎల్సీ ఇచ్చి, లాక్ బుక్కులో నమోదు చేశాడని ఏఈ రమేష్ తెలిపారు. ఎల్ సి ఇవ్వడంతో లైన్మెన్ శివారెడ్డి స్తంభం పైకి ఎక్కి ఫీజులు వేస్తుండగా కరెంటు షాక్ తగిలి స్తంభం పైనే మృతి చెందాడు. శివారెడ్డి ది స్వస్థలం వేంపల్లి మండలం నంది పల్లె గ్రామం అతనికి భార్య పద్మా వతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శివారెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలతో ప్రభుత్వ ఆసుపత్రి మిన్నింటి పోయాయి.ఈ విషయమై రూరల్ ఏఈ రమేష్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా లైన్మెన్ శివారెడ్డి షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడని, లైన్మెన్ ఆ సబ్ స్టేషన్ పరిధిలోని ఆపరేటర్ సాయికుమార్ రెడ్డికి ఫోన్ చేసి ఎల్ సి ఇవ్వాలని అడిగాడని, అందుకు ఆపరేటర్ ఎల్సి ఇచ్చాను చెప్పడంతో లైన్మెన్ విద్యుత్తు స్తంభం ఎక్కి ఫీజులు వేస్తుండగా కరెంట్ సాకుకు గురై విద్యుత్ స్తంభం పైన ప్రాణాలు కోల్పోయాడన్నారు. పులివెం దుల ఏడి గురు మోహన్ రెడ్డి, కలిసి పులివెందుల సిఐ కి ఫిర్యాదు చేశామన్నారు. ఆపరేటర్ నుండి లాగ్ బుక్కు ,వాయిస్ కాల్ ను స్వాధీనం చేసుకు న్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల జి జి హెచ్ ఆస్పత్రికి తరలించారని, పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉందని ఆయన వివరణ ఇచ్చారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నా తమ్ముడు చనిపోయాడువిద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే నా తమ్ముడు శివారెడ్డి చనిపోయాడనీసోదరుడు నాగ రాజా రెడ్డి పులివెందుల పోలీస్ స్టేషన్లో విద్యుత్ అధికారులపై ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా దండపాటి హన్విక పుట్టినరోజు వేడుక

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం మండల పరిధిలో గల నికరంపల్లి గ్రామ వాస్తవ్యులు దండపాటి శ్రీనివాసరెడ్డి,లక్ష్మీల ముద్దుల కుమార్తె హన్విక మొదటి సంవత్సర పుట్టినరోజు వేడుకలు తన గృహం నందు ఆట్టహాసంగా జరిగాయి..ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ డి ఆర్ డి యు సి మెంబర్ ఎం ఎన్ రెడ్డి హాజరై హన్విక చేత కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు..ఈ వేడుకల్లో ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరావు,రాచమడుగు బాలకృష్ణ,మూలఎల్లారెడ్డి,దుర్గ,నాగేశ్వర్ రెడ్డి,సాయి సర్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## కృష్ణయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం,



రామచంద్రాపురం మండలం పరిధిలోని నెత్తకుప్పం పంచాయతీకి నెత్తకుప్పం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు జె.డి జగన్ మామ కృష్ణయ్య మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని గారు స్థానిక నాయకులతో కృష్ణయ్య పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124 వ జయంతి

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ. కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ124 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆయన అడుగుజాడల్లో నలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు బిజెపి పట్టణ కన్వీనర్ గోళ్ళ ప్రదీప్ కుమార్ రామ్నాథ్ తదితర బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చింతకుంటలో ఆక్రమణ తొలగింపు స్పందించిన తహసీల్దార్ చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం చింతకుంట సర్వే నెం.71లో ప్రభుత్వ కుంట భూమిలో 0.30 సెంట్లను ఆక్రమించిన ముంగ మూరి బాదరయ్యపై చర్యలు తీసుకున్నారు. గతంలోనూ అక్రమ నిర్మాణం తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, మరలా జరిగిన ఆక్రమణను జేసీబీ సహాయంతో తొలగించింది. బాదరయ్యపై క్రిమినల్ కేసు నమోదు కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలైంది. తహసీల్దార్ చిరంజీవి, సర్వేయర్ సంజీవయ్య, వీఆర్వో గాలిబు, గ్రామ సర్వేయర్ టింకు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యల చర్చించడం జరిగింది

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో ప్రజా సంకల్ప వేదిక జిల్లా ఇంచార్జ్ తురక రత్నపాల్ ఆధ్వర్యంలో మార్కాపురం లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పలు సమస్యలు ఎదురవుతున్న సందర్భంలో మనమందరం కూడా కలిసి కట్టుగా ప్రజలు సమస్యలు తీర్చేట్టుగ ఉండాలని అన్నారు. అనంతరం పలు విషయాల గురించి ప్రజా సంకల్ప వేదిక సభ్యులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంకల్ప వేదిక డిస్ట్రిక్ట్ లెవెల్ లో ఉన్న వివిధ హొదా లకు చెందిన మెంబర్స్ కు ఐడి కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగినది.

## మంత్రిని సవితమ్మ ను కలిసిన మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పులివెందులకు లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ను మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకటరామిరెడ్డి, జగన్ మెహన్ రెడ్డి, సారెడ్డి గంగాధరరెడ్డి, షరీఫ్ లు మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశా రు. ఈ సందర్భంగా పులివెందుల మండలంలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ మనోహర్ రెడ్డి, గంగాధర్ రెడ్డిల జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి 73 వ జన్మదిన వేడుకలను, వైకాపా పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి 53వ జన్మ దిన వేడుకలను వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో సోమవారం కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి జన్మ దినాన్ని పురస్కరించుకొని కోడి రమణ ఏర్పాటు చేసిన కేకును వారు కట్ చేసి నాయకులకు కార్య కర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడి రమణ మాట్లాడుతూ వైయస్ మనోహర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవదేవుడైన వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.. అంతకుముందుగా వైకాపా నాయకులు కార్యకర్తలు వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణానికి చేరు కొని వారిని దుశ్శాల్వాలతో, పూలహారాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ ,మాజీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు ఖాదర్, పురుషోత్తం, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, చంద్రమౌళి, బాల అశ్వర్థ రెడ్డి, కనక, రాజేష్, శ్రీరాములు, పోరెడ్డి జస్వంత్ రెడ్డి, బండల మురళి, రాయుడు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో ఆలస్యం చేయకుండా పరిష్కారం చూపాలి :మంత్రి అనగాని సత్యప్రసాద్

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 284 అర్జీలు**
**ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి :**
**జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.**

ప్రజా భూమి,తిరుపతి,





రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలసి సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ కలసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే మెడికల్ క్యాంపు, త్రాగునీటి సౌకర్యం, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల కు వీల్ చైర్స్ ఏర్పాటు వచ్చిన అర్జీదారులకు ఎటువంటి సౌకర్యాలు అందిస్తున్నారో పరిశీలించారు. ప్రతి కౌంటరు దగ్గరకు వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో ప్రజల దగ్గర నుండి వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. అందులో బాగంగా బారతి వైఫ్ ఆఫ్ ఆనంద్ అనే మహిళ మేము తిరుపతి ఐస్ మహల్ దగ్గర నివాసం ఉంటూన్నామని తెలిపారు. తన భర్త 24 జనవరి 2023 ప్రమాదవశాత్తు మృతిచెందారని మాకు 3 పిల్లలని తెలిపారు. మాకు ఎటువంటి ఆదాయం లేదన్నారు. ఆ సమయములో తన భర్తకు సంబంధించి చిగురువాడ, ఉత్తరపు కండ్రిగ సమీపములో ఉన్నటువంటి ప్లాట్ ను తన భర్త మరణించిన 4 వ రోజున వేరే వాళ్ళపై ప్లాట్ ట్రాన్స్ఫర్ చేసుకున్నారని, మేము ఎవరు ఎవరికీ ఎటువంటి రిజిస్టరు చేయకనే మర్చుకున్నారని ఆవేదనతో తెలియపరిచారు. గతంలో నారా లోకేష్ గారి దృష్టికి తెసుకొని వెళ్ళమని తెలిపారు అప్పుడు సంబందిత శాఖ వారికి ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి న్యాయం చేయాలనీ ఆదేశించారని తెలిపారు. అప్పటి అధికారులు రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లుగా తెలిపారు కానీ మాకు న్యాయం జరగలేదు. కానీ వారి నుండి ఎటువంటి స్పందన లేదని తెలిపారు . ఎదురు చూడడం తప్ప ఏమి జరగలేదని వారి ఆవేదనను తెలియపరిచి తమకు ప్లాట్ వచ్చే విదంగా న్యాయం చేయాలనీ మంత్రి గారిని కోరారు. భారతి అనే మహిళా మాటలు విన్న మంత్రి మరియు కలెక్టర్ సంబందిత రిజిస్ట్రేషన్ అధికారిని పిలిచి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విబిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకొని వారికి తగిన న్యాయం చేస్తామని వారికీ తెలిపారు. అలాగే మిగిలిన వారి వద్ద నుండి అర్జిలను స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలసి సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, రెవెన్యూ అధికారి జి నరసింహులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. మొత్తం 284 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కూటమి మాయమాటలకు మోసపోయిన రాష్ట్ర ప్రజలు

**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం**
**ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం**
**ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



ఎన్నికలకు ముందుకూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయారని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమ నీ ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూట మి ప్రభుత్వం ప్రజలకు,మహిళలకు మాయమాట లు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు వేచి చూస్తున్నారన్నా రు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నా రు. 13 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నె ం వే ం చ లే క పోయిందన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్ను పోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు.అంతకు ముందు గా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యల ను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, మాజీ చైర్మన్ రసూల్, సర్వోత్తమ్ రెడ్డి, వీరారెడ్డి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్త లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నీ కలిసిన యువజన విభాగం కమిటీ కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్

**జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా చల్లా సునీల్ కుమార్**

ప్రజాభూమి ,వేముల



వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని వైఎస్ఆర్ జిల్లా యువజన విభాగం కమిటీ కార్యవర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం పులివెందులలోని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో కార్యవర్గ కమిటీ సభ్యులు చల్లా సునీల్ కుమార్,వేముల ,వైకాపా నాయకుడు చల్లా వెంకట నారాయణ, చల్లా సుదర్శన్ తో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లు ఎంతో నమ్మకముతో నాపై ఉంచిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అడుజాడల్లో నడిచి వారి ఆశయాలకు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. అలాగే 2029 ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కష్టపడి పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో వారి తో పాటు వేముల మండలం యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,శివప్రసాద్ రెడ్డి, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఉన్నారు

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ విధానమని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల గ్రామములో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా కలియతిరిగారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. జగన్ హయాంలో అప్పుల పాలైన ఆంధ్ర ప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుంది అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సారధ్యంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల ప్రజా మోదం లభించిందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సవిత వెల్లడించారు. ఏడాది పాలన సూపర్ సక్సెస్ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా మరిన్ని ప్రజలకు ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను అందిం చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతకుముందుగా టిడిపి నాయకులు లింగాల మండల ఇంచార్జ్ విశ్వనాధ్ రెడ్డి,లింగాల మండలం టిడిపి సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డి, అమర్, టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రి సవితను, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి లను దుశ్శాలవాలతో,పూలహారతో ఘనంగా సత్కరించి, పూల బొకేలు అందజేసి వారిని ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని సోమవారం రాయచోటి జిల్లా లోని మోటుకట్ల గ్రామంలో కలిసినట్లు వేంపల్లి శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి లు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం పలు రాజకీయ విషయాలు ఆయనతో వారు చర్చించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సింగారెడ్డి జయ శంకర్ రెడ్డి ఉన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677